విశాలాంధ్ర

శోభకృతనామ ఉగాది శుభాకాంక్షలు

కలెక్టర్ ఎ.సూర్యకుమారి

విశాలాంధ్ర - విజయనగరం: ఈ ఏడాది అంతా జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆకాంక్షించారు. శోభకృతు నామ ఉగాది సందర్భంగా ఆమె జిల్లా ప్రజలకు ఒక ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది కూడా ప్రకృతి అనుకూలించి, పంటలు బాగా పండాలని, ఆయురారోగ్యాలు సిద్ధించాలని, జిల్లా అభివృద్ధి పథాన పయనించాలని కోరారు. రెట్టించిన ఉత్తేజంతో, సరికొత్త ఆశలతో, కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టాలని కలెక్టర్ సూర్యకుమారి పిలుపునిచ్చారు.

బాడంగిలో ప్రపంచ డౌన్ సిండ్రోమ్ డే

విశాలాంధ్ర - తెర్లాం/బాడంగి: జిల్లా పరిషత్ పాఠశాల బాడంగిలో ప్రపంచ డౌన్ సిండ్రోమ్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు త్రినాథరావు ఆధ్వర్యంలో జరిగింది. జెడ్పీటీసీ పెద్దింటి రామారావు, ఎంపీటీసీ శ్రీనివాసరావు హాజరయ్యారు. హెచ్ఎం సిద్ధాంతం త్రినాథరావు మాట్లాడుతూ ప్రతీ ఏడాది మార్చి 21న డౌన్ సిండ్రోమ్ డేను ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బాడంగి పాఠశాలలో 30 మంది వివిధ రకాల దివ్యాంగులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు, ఉపాధ్యాయులు ఐఈఆర్పీ సత్యనారాయణ, ప్రసాద్, దివ్యాంగ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రపంచ జల దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర - భోగాపురం: ప్రకృతి వరంగా భావించే నీటిని పరిరక్షించడం మనం భావితరాలకు ఇచ్చే అమూల్యమైన కానుక అని వైసీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా మండలంలో గల నందిగాం గ్రామంలో

మంగళవారం నందిగాం గ్రామ సర్పంచ్ గరే మురళి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ప్రతీ వర్షపు బొట్టుని ఒడిసి పట్టి ఇంకుడు గుంతలలో ఇంకేటట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పడాల భాను ప్రకాష్, ఎంపీడీఓ బంగారయ్య, ఏపీఓ ఆధిబాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హేమంత్ పాల్గొన్నారు.

సింగవరంలో పొలంబడి

విశాలాంధ్ర - డెంకాడ: మండలంలోని సింగవరం గ్రామంలో మంగళవారం వ్యవసాయ అధికారి పి.నిర్మల అధ్యక్షతన పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో రసాయనిక ఎరువులు, భూసార పరీక్షలు అనుసరించి వాడుకోవాలని సూచించారు. పచ్చిరొట్ట ఎరువులు ఎక్కువగా వేయడం వల్ల భూసారం పెరిగి రసాయనిక ఎరువులు తగ్గించి వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రామకోటి, గురుమూర్తి రైతులు పాల్గొన్నారు.

6 నుండి అభివృద్ధి పనుల ప్రారంభ వారోత్సవాలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: వచ్చేనెల 6వ తేదీ నుండి వివిధ అభివృద్ధి పనుల ప్రారంభ వారోత్సవాలను నిర్వహించనున్నట్లు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి వెల్లడించారు. ఈ మేరకు పనుల ప్రగతిపై మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు ఎన్ని, ప్రారంభ దశలో ఉన్నవి ఎన్ని, శంకుస్థాపనలు చేపట్టాల్సిన పనుల విధివిధానాలు వంటి అంశాలపై మాట్లాడారు. సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడమే ధ్యేయంగా తాము కృషి చేస్తున్నామన్నారు. ఈ మధ్య ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనావళి అమలులో ఉన్న కారణంగా అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేపట్టలేకపోయామన్నారు. ఏప్రిల్ 6వ తేదీన స్థానిక ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ ప్రాంతంలో దండి మార్చ్‌ను మంత్రి బొత్స సత్యనారాయణ

చేతులమీదుగా ప్రారంభిస్తారని అన్నారు. ఈ సమావేశంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ఇసరపు రేవతి దేవి, కమిషనర్ ఆర్.శ్రీరాములు నాయుడు, కోఆప్షన్ సభ్యులు, వైసీపీ నగర అధ్యక్షులు ఆశపు వేణు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - గుర్ల: మండలలో పాలవలసలో ప్రాథమికోన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ పొట్నూరు ప్రమీల, వైసీపీ నాయకులు పొట్నూరు సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థికి పౌష్టికాహారం అంది దృఢంగా చురుగ్గా ఉండాలనే ఉద్దేశ్యంతో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో అప్పలనాయుడు, రాము నాయుడు, ఉపాధ్యాయలు సిబ్బంది పాల్గొన్నారు.

గరివిడి: కుమరాం, పాలవలస ప్రాథమికోన్నత పాఠశాలలో రాగిజావ పంపిణీని మండల పరిషత్ అధ్యక్షులు మీసాల విజయలక్ష్మి పంపిణీ చేశారు. మీసాల విశ్వేశ్వరరావు, పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ మీసాల శారద, గ్రామ పెద్ద భాస్కరరావు, రామారావు, కృష్ణమూర్తి, సెక్రటరీ రఘోజీ, హఫీనా హుస్సేన్, సీనియర్ ఉపాధ్యాయులు రమణ, గొర్లె పద్మావతి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

రామభద్రపురం: స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో జగనన్న గోరుముద్ద కార్యక్రమం ప్రారంభమైంది. ఈ మేరకు తమ ఊరు నుంచి హై స్కూల్ మూడు కిలోమీటర్ల దూరంలో ఉందని నడిచి వెళ్లడం కష్టంగా ఉందని సైకిల్ కావాలని ముఖ్యమంత్రిని వీడియో కాన్ఫరెన్స్‌లో తొమ్మిదో తరగతి విద్యార్థిని ఇందుగ హైమా కోరింది. రాష్ట్రవ్యాప్తంగా 44 వేల ప్రభుత్వ పాఠశాలలో 38 లక్షల మంది 1 నుండి 10వ తరగతి విద్యార్థులకు ఐరన్, కాల్షియం, మెగ్నీషియం పోషక పదార్థాలతో కూడిన రాగిజావను అందజేయడం ఎంతో శుభ పరిమాణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, బొబ్బిలి శాసనసభ్యులు శంబంగి వెంకట చినప్పలనాయుడు, జెడ్పీటీసి సరస్వతి, ఎంపీపీ లక్ష్మణరావు, జిల్లా కలెక్టర్ సూర్య కుమారి, జిల్లా విద్యాశాఖ అధికారి లింగేశ్వర రెడ్డి, ఉప విద్యాశాఖ అధికారి నాయుడు, ఎంఈఓ తిరుమల ప్రసాదు, హై స్కూల్ హెడ్ మాస్టర్ కామేశ్వరరావు, వైయస్సార్ క్రాంతి పథకం ఏపిఎం బివి రమణ, ఏపీవో సుశీల, ఎంపీడీవో రమామని తదితరులు పాల్గొన్నారు.

కొత్తవలస: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్దలో భాగంగా రాగిజావ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం 86 కోట్ల అదనపు వ్యయంతో విద్యార్థులకు వారానికి మూడు రోజులుపాటు ఉదయం రాగిజావ అందించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే, విద్యార్థులకు 15 రకాల పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, నీలంశెట్టి గోపమ్మ, ఎంపీడీఓ పద్మావతి, ఎంఈఓ శ్రీదేవి, ప్రధానోపాధ్యాయులు బండారు శ్రీనివాస్, వైసీపీ నాయకులు మచ్చ రామస్వామి, గౌరపల్లి శివ, భీష్మ, ఆతవ రమేష్ పాల్గొన్నారు.

గంట్యాడ: పౌష్టికాహార లోపాన్ని అధిగమించడమే జగనన్న గోరుముద్ద పథకం లక్ష్యమని ఎంపీపీ హైమావతి అన్నారు. మండలంలోని రామవరం గ్రామంలో గల జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం రాగి జావా పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాగి జావ ఇవ్వడం వలన విద్యార్థులకు ఐరన్, కాల్షియం, లభించి ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అరటి పంట రైతులను ఆదుకుంటాం: జేసీ మయూర్ అశోక్

విశాలాంధ్ర - శృంగవరపుకోట: తుఫాను గాలుల ప్రభావంతో అరటి పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకుంటుందని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ స్పష్టం చేశారు. ఎస్.కోట మండలంలోని సీతారాంపురం గ్రామ పరిధిలో గాలులకు నేలమట్టమైన అరటి తోటలను ఉద్యాన శాఖ జిల్లా అధికారి (డీహెచ్ఓ) జమదగ్ని, అసిస్టెంట్ డైరెక్టర్ శైలజ, నియోజకవర్గ అధికారి తాలాడ అనిత, ఎస్.కోట తహశీల్దార్ డి.శ్రీనివాసరావుతో కలిసి మంగళవారం పరిశీలించారు. వరికి ప్రత్యామ్నాయంగా రాగులు, జొన్నలు, అరికెలు తదితర చిరుధాన్యాలతో కూడిన పంటలు కూడా సాగు చేయాలని సూచించారు. ధర్మవరం గ్రామంలో భూముల రీసర్వే ప్రక్రియను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని మండల తహశీల్దార్ డి.శ్రీనివాసరావు, సర్వేయర్ వెంకటరావు, డీటీ లావణ్యలను జేసీ ఆదేశించారు.

ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులపై వడ్డీ మాఫీని వినియోగించుకోండి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను, ఖాళీ స్థలముల పన్నులపై విధించిన వడ్డీని పూర్తిగా మాఫీ చేసిన నేపథ్యంలో ప్రతి ఒక్కరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్.శ్రీరాములనాయుడు వెల్లడించారు. మంగళవారం చాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశ మందిరంలో వడ్డీ మాఫీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, కార్యదర్శులు కాపుగంటి ప్రకాష్, రవ్వా శ్రీనివాస్ తదితరులు కమిషనర్‌ను ఘనంగా సత్కరించారు. పన్నుబకాయిలపై పడ్డ వడ్డీ భారాన్ని ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. ఈ నెలాఖరులోపుగా ఏక మొత్తంలో పన్నులను చెల్లించినట్లయితే వడ్డీ మాఫీ పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి

విశాలాంధ్ర - బొబ్బిలి: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలన చేస్తున్నారని సమస్యలు అడిగితే దాడులు చేస్తున్నారని 2024లో జరుగు ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఓటు ద్వారా ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఆర్‌వీఎస్‌కేకే రంగారావు (బేబీ నాయన) పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక రాజా ప్యాలస్‌లో టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పట్టభద్రుల గెలుపునకు ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రస్తుత ప్రభుత్వంపై ఎంతటి నిరాశ నిస్పృహలతో ఉన్నారో తేటతెల్లమైందని అన్నారు.

వర్షపు నీటిని ఒడిసి పట్టాలి

విశాలాంధ్ర - చీపురుపల్లి: ప్రతి వర్షపు నీటిని ఒడిసి పట్టాలని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అన్నారు. కళాశాల ఆవరణలో ఆశయ యూత్ అసోషియేషన్, భారత్ ప్రభుత్వ సంస్థ విజయనగరం నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో "క్యాచ్ ద రెయిన్"పై అవగాహన కల్పించి డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశయ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి రమణ, లెక్చరర్ స్వామి నాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేఖా నెం 2/2020 తే.21.03.2023 ది గ్రామ పంచాయితీ కార్యాలయం, జామి,

బహిరంగ వేలం ప్రకటన

యిందు మూలముగా విజయనగరం జిల్లా, జామి మండలం, జామి గ్రామ పంచాయితీ యొక్క ఈ దిగువ తెలిపిన విధముగా 2023-24 సంవత్సరమునకు శ్రీ డివిజనల్ పంచాయితీ అధికారి విజయనగరం వారి ఉత్తర్వులు. రేఖా నెం. 32/2023 తే. 18,03,2023ది. ప్రకారము గుత్తకు యిచ్చుటకు జామి గ్రామ పంచాయితీ వారు ప్రకటన చేయడమైనది. సదరు వేలం పాటలు జామి మండలం పంచాయితీ విస్తరణ అధికారి మరియు జామి గ్రామ పంచాయితీ సర్పంచ్ వారి సమక్షమున తే.24.03.2023 ది. ఉదయం 11 గంటలకు బహిరంగముగా వేలం వేయబడును. సదరు వేలం పాటలో పాల్గొనదలచిన వారు ఈ దిగువ తెలిపిన విధముగా సాల్వెన్సీ ధృవ పత్రములు మరియు దరవత్తులు ముందుగా పంచాయితీ వారికి అందజేసి బహిరంగా వేలం పాటలో పాల్గొనవలెనని తెలియజేయడమైనది.

వ.నెం.	గుత్త వివరాలు	సాల్వెన్సీ మొత్తం మరియు లీజు కాలము 2023-24	నిర్ణయించిన అప్సెట్ ధర రూ.
1	రోజువారి మార్కెట్	2023-24	50000
2	వారపుసంత	2023-24	25000
3	పాత న్యూస్ పేపర్లు మరియు పాత సామాన్లు	2023-24	1000

పైన తెలిపిన విధముగా వేలం పాట తే 01.04.2023ది నుండి తే.31.03.2024ది వరకు మాత్రమే అన్నింటికీ వర్తింపబడునని తెలియజేయడమైనది.

పైన తెలిపిన బహిరంగ వేలం పాటలు అన్నియు పంచాయితీ వారి షరతులుకు లోబడి బహిరంగా వేలము జరపబడునని తెలియజేయడమైనది. తదుపరి సదరు బహిరంగా వేలంపాట షరతులు పంచాయితీ వారు పని చేయు వేళలలో తెలుసు కొనబడునని తెలియజేయడమైనది మరియు బహిరంగా పాటలు అంగీకరించుట లేదా రద్దు పరుచుటకు పంచాయితీ వారికి పూర్తి అధికాములు గలవని యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఎం.శ్రీదేవి, పంచాయితీ కార్యదర్శి, గ్రామ పంచాయితీ, జామి, విజయనగరం జిల్లా

సీహెచ్ లక్ష్మి, గ్రామ సర్పంచ్, గ్రామ పంచాయితీ, జామి, విజయనగరం జిల్లా

మన్యం జిల్లాలో భూ సమస్యలు పరిష్కరించాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జీవన్న

విశాలాంధ్ర - బెలగాం: పార్వతీపురం మన్యం జిల్లాలో గిరిజనులకు సంబంధించి భూమి సమస్యలను పరిష్కరించాలని పార్వతీపురం మన్యం జిల్లా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గరుగుబిల్లి సూరయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు సత్య ప్రకాష్, మండంగి సింహాచలం తదితరులతో కలసి సీపీఐ జిల్లా కార్యాలయంలో మాట్లాడారు. మన్యం జిల్లాలో గిరిజనులు భూ సమస్యలు పరిష్కారం అవ్వక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. భూ సమస్యలు పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంకు మండల తహశీల్దార్ ఆఫీసుల చుట్టూ తిరిగినా పరిష్కారం అవ్వకపోవడానికి కారణాలు ఏమిటో అర్థం కావడం లేదన్నారు. కురుపాం మండలం పెదగొత్తిలి పంచాయతీ కొలిసి గూడ గ్రామ తొమ్మిది మంది గిరిజనులు ఇప్పటికీ ఆఫీసుల చుట్టూ తిరగడం ఒక ఉదాహరణ అని అన్నారు. జిల్లాలో గిరిజన భూ సమస్యలు ఇంకా అనేకం ఉన్నాయన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో పార్వతీపురం మన్యం జిల్లాలో గిరిజన సమస్యల పరిష్కారానికై దశలవారీ ఆందోళనలు నిర్వహిస్తామన్నారు.

మొక్కజొన్న నష్టంపై రైతులకు న్యాయం చేస్తా

ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన

విశాలాంధ్ర - పార్వతీపురం: బలిజిపేట మండలంలోని వి.చాకరాపల్లి గ్రామంలో తుపానుల కారణంగా మొక్కజొన్న పంటకు పెద్దఎత్తున నష్టం జరిగిందని సమాచారం తెలుసుకున్న రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ మంగళవారం సందర్శన చేసి రైతులను పరామర్శించారు. మొక్కజొన్న పంట నష్టం గూర్చి అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని చెప్పారు. పలువురు రైతులకు చెందిన 25 ఎకరాలల్లో పంట నష్టం జరిగిందన్నారు. అక్కడ నుండే వ్యవసాయ అధికారులతో మాట్లాడి నష్ట పరిహారం అంచనా వేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహనరావు, అరశాడ మాజీ సర్పంచ్ గౌరీ, గోవిందరావు, రాంబర్కి సన్యాసినాయుడు, వెంకటరమణ, తుమరాడ మురళి, గుడివాడ క్రిష్ణ, వెంకట నాయుడు, సింహాచలం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత ప్రకటనలు నమ్మవద్దు

జిల్లా ప్రజా రవాణా అధికారి సుధాకర్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: ఆర్టీసీలో ఉద్యోగ నోటిఫికేషన్‌కు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో అసత్యప్రకటనలు వస్తున్నాయని అటువంటి మోసపూరిత ప్రకటనలను నమ్మవద్దని జిల్లా ప్రజా రవాణా అధికారి టీవీఎస్ సుధాకర్ కోరారు. ఈ మేరకు స్థానిక డీపీటీఓ కార్యాలయంలో ఆయన విలేకరు లతో మాట్లాడుతూ ఆర్టీసీలో 5,418 డ్రైవర్లు, కండక్టర్ల ఉద్యోగాలకు సంబంధించి నోటిఫికేషన్ వచ్చిందన్న కథనాలు అవాస్తవమని స్పష్టం చేశారు. ఆర్టీసీ అధికారులు ఎటువంటి నోటిఫికేషన్ జారీ చేయలేదని తెలిపారు. ఆర్టీసీలో నోటిఫి కేషన్ వెలువడితే పత్రిక ప్రకటన ద్వారా, వెబ్సైట్ల ద్వారా తెలియ జేస్తామన్నారు.

వైసీపీ కార్యకర్త కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: మండలంలోని వైసీపీ నాయకుల కుటుంబాలను మంగళవారం ఎమ్మెల్యే అలజంగి జోగారావు పరామర్శించారు. ములగ పంచాయతీ సర్పంచ్ మడక కృష్ణవేణి అత్తగారు వైసీపీ సీనియర్ నాయకులు మడక విశ్వనాథం మాతృమూర్తి అప్పమ్మ ఇటీవల మృతి చెందారు. అలాగే వెలగవలస పంచాయతీలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై విశ్రాంతి తీసుకుంటున్న వైసీపీ నాయకులు వెంకయ్యను వారి నివాసం వద్ద పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, ఎంపీపీ ప్రతినిధి మజ్జి శేఖర్, వైస్ ఎంపీపీ సిద్ధ జగన్నాథ రావు, వైసీపీ సీనియర్ నాయకులు బలగ నాగేశ్వరరావు, భీమవరం కృష్ణమూర్తి, వెంపలి గురు రాజు, ఎంపీటీసీ బంకూరు రవి కుమార్, స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు వెంట ఉన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్

విశాలాంధ్ర - కురుపాం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కుమార్ తన బృందంతో ఆకస్మికంగా



తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష గదుల్లో సౌకర్యాలు, విద్యార్థులు హాజరు, పరీక్షలు నిర్వహించే తీరు, రికార్డులను పరిశీలించారు. నిర్వహణలో ఎలాంటి ఆరోపణలు లేకుండా పటిష్టంగా నిర్వహించాలని పరీక్ష చీఫ్ సూపరింటెండెంట్ హరికృష్ణకు సూచించారు. ఈ సందర్శనలో తహశీల్దార్ ఆర్. రమేష్ కుమార్, ఫ్లయింగ్ స్క్వాడ్ హరిరమణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎల్వీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ ప్రాంతంలో సబ్ కలెక్టర్ సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర - కురుపాం: పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ ఏజెన్సీ మండలాలైన కురుపాం, గుమ్మలక్ష్మీ పురంలలో మంగళవారం సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా రస్తాకుంటుబాయి కృషి విజ్ఞాన కేంద్రం సందర్శించి రైతులకు అందిస్తున్న సేవలు, ఇటీవల చేపట్టిన అభివృద్ధి, చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలను ఆయన పరిశీలించారు. ఆధునిక

వ్యవసాయ పద్ధతిపై రైతులకు అందిస్తున్న శిక్షణ వివరాలు ప్రోగ్రాం అధికారి పాత్రోను అడిగి తెలుసుకున్నారు. కురుపాం, గుమ్మలక్ష్మీ పురంలో ఉన్న గ్రంథాలయాలను పరిశీలించారు. సిబ్బంది పని తీరు, సౌకర్యాలను పాఠకులకు అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆర్. రమేష్ కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్.ఆర్.సి కేంద్రాన్ని సందర్శించిన డీఐఓ

విశాలాంధ్ర - బెలగాం : జిల్లా ఆసుపత్రిలోని ఎన్.ఆర్.సి సెంటర్, తలసేమియా డే కేర్ సెంటర్లను మంగళవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డా. టి. జగన్మోహనరావు సందర్శించారు. ఎన్.ఆర్.సి కేంద్రంలో పిల్లలకు రోజువారీ ఇస్తున్న పౌష్టికాహార మెనూ, మందులు, బరువు రికార్డులను పరిశీలించారు. పిల్లల ఆరోగ్య స్థితిని పరిశీలించి వారి తల్లులతో మాట్లాడి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజూ ఆరోగ్య పర్యవేక్షణ చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా డిఐఒ మాట్లాడుతూ జిల్లాలో వివిధ అంగన్వాడీ కేంద్రాల్లో నమోదైన పిల్లల్లో బరువు తక్కువ, పౌష్టికాహార లోపం ఉన్న పిల్లలను, తరచూ అనారోగ్య లక్షణాలు కనబరుస్తున్న పిల్లలను గుర్తిస్తే వెంటనే సిబ్బంది వారిని ఎన్.ఆర్.సి కేంద్రాలకు రిఫర్ చేయాలని అందుకు ముందుగా రిఫర్ చేయడానికి గల కారణాలు, అక్కడ అందజేస్తున్న సేవలు, సదుపాయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల న్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ జయగౌడ్, న్యూట్రిషన్ కౌన్సిలర్ జి. జ్యోతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు రాగిజావ పంపిణీ

విశాలాంధ్ర - పార్వతీపురం : విద్యార్థులకు రాగిజావ పంపిణీని రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి మంగళవారం ముఖ్య మంత్రి క్యాంప్ కార్యాలయం నుండి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. కలెక్టర్ నిషాంత్ కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి డాక్టరు రమణ తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో రాగిజావ పథకాన్ని జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ ప్రారంభిస్తూ అందరి విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా రాగి జావను గ్లాసుల ద్వారా అందజేసారు. జిల్లాలోని 1298 ప్రాథమిక పాఠశాలల్లో 33,699 మంది విద్యార్థులు, 95 ప్రాథమికోన్నత పాఠశాలల్లోని 8,134 మంది విద్యార్థులు, 102 ఉన్నత పాఠశాలల్లో 29,446 మంది విద్యార్థులు కలిపి 1495 పాఠశాలలో గల 71,279 మంది విద్యార్థులకు దీనిద్వారా ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎస్.డి.వి.రమణ, ఉప విద్యా శాఖ అధికారి పి.బ్రహ్మాజీరావు, విద్యాశాఖ అధికా రులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మక్కువ: మక్కువ జడ్.పి.హెచ్ స్కూల్‌లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జగనన్న గోరుముద్ద పథకం ద్వారా రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జెడ్పీటీసీ మామిడి శ్రీనివాసరావు, వైసీపీ మండల అధ్యక్షులు మామిడి రంగ నాయుడు, తహశీల్దార్ సూర్యనారాయణ, ఎంపీడీవో దేవకుమార్, ఎంఈఓ మల్లేశ్వరరావు పాల్గొని రాగి జావను పంపిణీ చేశారు. చెముడు గ్రామం పంచాయతీలో ఎంపీపీ స్కూల్‌లో జగనన్న గోరుముద్ద పథకం కింద రాగి జావను చెముడు సర్పంచ్ బొంగు రాజేశ్వరి, వైసీపీ నాయకులు బొంగు భీమలింగేశ్వరరావు, ఎంపీపీ స్కూల్ హెచ్ఎం ప్రసాదరావు పంపిణీ చేశారు.

సీతానగరం: మండలంలోని ఉన్నత పాఠశాలలో, ప్రాథమికోన్నత పాఠశాలల్లో, ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నుండి కొత్తగా రాగిజావ పథకాన్ని ప్రారంభించారు. పిల్లలకు గ్లాసుల ద్వారా అందజేసి త్రాగించారు. కోటసీతారాం పురంలోని ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ ఉడమల జయలక్ష్మి, ఎంపీటీసీ అరుణ కుమారిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, రాష్ట్ర ఏపీటిఎఫ్ నాయకురాలు చుక్క శ్రీదేవి, ఎస్ఎంసి ఛైర్మన్ నల్ల జగన్నాథం, యశోద, లక్ష్మణరావు, ఉపాధ్యాయుడు దాలయ్య, అంగన్వాడి సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన జోగమ్మపేట కేజీబీవీ విద్యార్థులు

విశాలాంధ్ర - సీతానగరం: ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన ఈఎండిపి ఎక్స్‌పోలో ప్రథమస్థానం సాధించి రాష్ట్రస్థాయికి జోగమ్మ పేట కేజీబీవీ విద్యార్థినీలు ఎంపిక అయినట్లు జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. ఈ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న నవ్యశ్రీ, జ్యోత్స్న, స్పందనలు తయారుచేసిన హెర్బల్ శానిటరీ పాడ్స్ అనే ప్రాజెక్టుకు ప్రథమ స్థానం వచ్చిందని అధికారులు చెప్పారు. వీరికి గైడ్ టీచర్‌గా శైలజ వ్యవహరించారు. వీరికి డిఈఓ డాక్టరు రమణ, జిల్లా అధికారులు మండల విద్యాశాఖాధికారి జి. సూరిదేముడు, కెజిబివి స్పెషల్ ఆఫీసర్ గొట్టాపు హరిత, సిబ్బంది, తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు.

విశాలాంధ్ర

నగర ప్రజలకు మేయర్ ఉగాది శుభాకాంక్షలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: నగర ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, కార్పొరేషన్ సిబ్బందికి శోభాకృత్ నామ ఉగాది శుభాకాంక్షలను నగర మేయర్ విజయలక్ష్మి తెలిపారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరి ఇంటా శోభాయమానంగా, ప్రజలందరూ ఆనందంగా వర్ధిల్లాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. షడ్రుచుల మేలు కలయిక వలె ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నిండాలని కోరారు.

రామాలయంలో ఉగాది పంచాంగం

విశాలాంధ్ర - తెర్లాం: మండలంలో ఎన్.బూర్జవలస గ్రామంలో మంగళవారం నూతన శోభకృత నామ సంవత్సరం శ్రవణాన్ని గ్రామ పురోహితులు పులఖండం సూర్యనారాయణ శర్మ చదివి వినిపించారు. పంచాంగంలో రాజు బుద్ధి మంతుడు అగుట చేత రాజ్యాపాలన బాగుంటుందని, పాడి పంటలు పుష్కలంగా పండుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ,నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రపంచ డౌన్ సిండ్రోమ్ కార్యక్రమం

విశాలాంధ్ర - సీతానగరం: ఎమ్మార్సీ ప్రాంగణంలో గల భవిత కేంద్రంలో మంగళ వారం మండల విద్యాశాఖాధికారి సూరిదేముడు అధ్యక్షతన ప్రపంచ డౌన్ సిండ్రోమ్ కార్యక్రమం జరిగింది.

దివ్యాంగుల పిల్లలకు ప్రభుత్వం అనేక పథకాలు, సౌకర్యాలతో పాటు ఉచితంగా విద్యా బోధన పరికరాలు, రవాణా భత్యం ఇ స్తున్నట్లు తెలిపారు. ప్రతీ మంగళవారం ఫిజియోథెరపీ చికిత్సలు, ఉచిత ఉపకరణాలు పంపిణీ అందజేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సహిత విద్యా ఉపాధ్యాయులు కృష్ణ మోహనరావు, డా. అజయ్ కుమార్ పాల్గొన్నారు.

జామి ఎస్ఐ వీరబాబుకు ఉత్తమ ప్రతిభా అవార్డు

విశాలాంధ్ర - జామి : జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళ వారం జిల్లా ఎస్పీ ఎం.దీపికా పాటిల్ మాసాంతర నేర సమీక్షా సమావేశం నిర్వహించి, దర్యాప్తులో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, చీటింగు కేసులను సమీక్షించి, ఆయా కేసుల్లో దర్యాప్తు పెండింగులో ఉండడానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయుటకు పలు సూచనలు చేసి, దిశా నిర్దేశనం చేశారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన జామి ఎస్ఐ జి.వీరబాబుకు "బెస్ట్ ఫెర్ఫార్మర్" అవార్డును అందజేశారు. అదే విధంగా విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈబి అద నపు ఎస్పీ అస్మా ఫర్హీన్, డీఎస్పీలు అర్.శ్రీనివాసరావు, బి.మో హనరావు, ఎల్.మోహనరావు, ఎం.వెంకటేశ్వర్లు, లీగల్ అడ్వ యిజర్ వై.పరశురాం, డిపిఓ ఏఓ వెంకట రమణ పాల్గొన్నారు.

దుప్పాడలో స్థల ఆక్రమణపై టీడీపీ ఆందోళన

విశాలాంధ్ర - విజయ నగరం క్రైమ్: మండలంలో దుప్పాడ గ్రామపంచాయతీ పరిధిలో వెనుకబడిన వర్గాలకు కేటాయించిన నివాస స్థలాన్ని ఆ గ్రామానికి చెందిన సైలాడ రాజేష్, పొట్నూరు పాపునాయుడులు దురాక్రమణ చేసేందుకు ప్రయత్ని స్తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు నియోజకవర్గం టీడీపీ ఆధ్వర్యంలో మంగళవారం విజయనగరం తహసీల్దార్ కార్యాలయం వద్ద గ్రామస్తులు ఆందోళన చేపట్టిన అనంతరం హెచ్‌డీటీకి వినతి పత్రాన్ని అందజేశారు. ఇంటి స్థల దురాక్రమణను అడ్డుకునేందుకు ప్రయత్నించినప్పటికీ రాజేష్, పాపు నాయుడులు మా మాట పట్టించుకోకుండా యదేచ్ఛగా నిర్మాణానికి ప్రయత్నం చేస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపించారు.

రోడ్డు ప్రమాదంలో మెకానిక్ మృతి

విశాలాంధ్ర - కొత్తవలస: పట్టణంలోని పి.ఎమ్.ఎల్. కాంప్లెక్స్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కంటకాపల్లి గ్రామానికి చెందిన ఎ.సి. మెకానిక్ గణేష్ సంఘటన స్థలంలో మృతి చెందాడు. కంటకాపల్లి నుంచి కొత్తవలస బైక్ పై వస్తున్న గణేష్ ను అదే మార్గంలో వేగంగా వస్తున్న లారీబైక్‌ను ఢీకొట్టడంతో మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన తహశీల్దార్

విశాలాంధ్ర - వేపాడ : మండల కేంద్రంలోని వేపాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని మంగళవారం తహశీల్దార్ ఎన్.కృష్ణంరాజు పరిశీలిం చారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతులను పరిశీ లించారు. పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని ఛీఫ్ సూపరి ంటెంట్ అధికారి బి.సింహాద్రప్పుడుకు తహశీల్దార్ సూచించారు.

రాగిజావ పంపిణీ చేసిన అనిత అప్పలనాయుడు

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని కొత్తవలస ప్రాథమిక పాఠశాలలో జగనన్న గోరుముద్దలో మరో పోషకాహారంగా మంగళవారం నుండి పిల్లలకు రాగిజావ పంపిణీ కార్యక్రమంను కొత్తవలస సర్పంచ్ రెడ్డి అనిత అప్పలనాయుడు చేతుల మీదుగా ప్రారంభం చేశారు. పిల్లలకు రాగిజావ అందచేశారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ చిన్న వయస్సు నుంచే విద్యార్థులు అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశ్యంతో అదనపు వ్యయంతో రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,స్కూల్ కమిటీ చైర్మన్ సచివాలయ కార్యదర్శి గౌతమి,విద్యార్థులు పాల్గొన్నారు.

సకాలంలో పన్నులు చెల్లించి

పట్టణాభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు కోరారు. మున్సిపాలిటీలోని 30 వార్డుల్లో పేరుకుపోయిన పన్నులను మున్సిపల్ రెవెన్యూ, సచివాలయ సిబ్బంది సహకారంతో ముమ్మర వసూళ్లను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జి. ఓ. ఎం. యస్. నెం.34 ఉత్తర్వుల మేరకు రాష్ట్రం లో అన్ని నగరపాలక, పురపాలక సంఘాలలో ఆస్తి మరియు ఖాళీ జాగా పన్నుల విషయంలో ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న బకాయిలు ఈ ఆర్థిక సంవత్సరం పన్ను పై విధించిన వడ్డీ ని వన్ టైమ్ మెజర్ గా మాఫీ చేయడం జరిగినదని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ ఆర్థిక సంవత్సరంతో సహా ఒకే సారి ఈనెల 31వ తేదీ లోపు చెల్లించినట్లైతేనే ఈ వడ్డీ మినహాయింపు వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి నారాయణ రావు 11, 14 సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

నూకాంబిక అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: శక్తి స్వరూపిణి, సర్వ శుభాలను ప్రసాదించే చల్లని తల్లి నూకాలమ్మ ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైన ఉండాలని డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ కౌశిక్ ఆకాంక్షను వ్యక్తం చేశారు. మంగళవారం నగరంలోని మంగళ వీధి పశువుల మార్కెట్ ప్రాం తంలో వేం చేసియున్న శ్రీ నూకాలమ్మ అమ్మవారిని శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు వీరికి సాదర స్వాగతం పలికారు. అర్చకుల వేద మంత్రాల మధ్య అమ్మవారికి వీరు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సంప్రదాయం ప్రకారం వీరికి అమ్మ వారి శేష వస్త్రాలను, తీర్థ ప్రసాదాలను ఆలయ నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ గత 65 సంవత్సరాల నుండి మంగళ వీధిలో నూకాలమ్మ జాతర మహోత్సవాలు ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారన్నారు. నూకాలమ్మను దర్శించు కున్నంతనే సర్వ సుఖాలు, అష్ట ఐశ్వర్యములు సిద్ధిస్తాయన్న నమ్మకంతో అనేక మంది భక్తులు ఆతల్లి దర్శనార్థం వస్తూ ఉంటారన్నారు. శోభకృత్ నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని 29వ డివిజన్‌లో ప్రతి ఇంటికి ఉగాది పచ్చడికి అవసరమైన వనరులను ఉగాది కిట్ల రూపంలో పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రతినిధి ఎడ్ల రాజేష్, కార్పొరేటర్ బాలి పైడిరాజు, వైసీపీ నాయకులు కృష్ణారెడ్డి, గుణశేఖర్, అచ్చిరెడ్డి, ఫణి రాజశేఖర్, వప్పు ప్రసాద్, సతీష్ రెడ్డి, చలపతిరావు, మహిళా ప్రతినిధులు సుజాత, దమయంతి, సంగీత, లక్ష్మీ రెడ్డి తదితరులు ఉన్నారు.

సీతమ్‌లో నేషనల్ హైడ్రాలజి ప్రాజెక్ట్‌పై కార్యశాల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశాల మేరకు స్థానిక సీతమ్ ఇంజినీరింగ్ కళాశాలలో గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య శాఖ, భూగర్భ జలాల శాఖ ద్వారా జలదినోత్సవ దినోత్సవము పురస్కరించుకొని కార్యశాల భూగర్భ జల శాఖ ఉప సంచాలకులు దుర్గా ప్రసాద్ అధ్వర్యంలో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ శాఖలలోని పలువురు ప్రముఖులు జలవనరుల గూర్చి, జల సరఫరా వనరుల పునరుద్ధరణ గూర్చి, జలము యొక్క ప్రాముఖ్యత గూర్చి ప్రసంగించారు. అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ విటి రామారావు మాట్లాడుతూ చిరు ధాన్యాలు ఆరోగ్యపరంగా అత్యుత్తమైన వేకాక, అతి తక్కువ నీటితో పండించ వచ్చని సోదాహరణంగా వివరించారు. తోట పల్లిలో ఇంజనీరు రామచంద్రరావు ప్రభుత్వ ప్రాజెక్టుల గురించి, ఆయా ప్రాజెక్టుల వలన నీటి సరఫరా పొందుతున్న పంటల వివరాల గురించి వివరించారు. సూక్ష్మ నీటి పారు దలశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ వినూత్న నీటి పారుదల పథకాల ద్వారా అద్భుతమైన ఫలితాలు సాధించ వచ్చునని తెలిపారు. గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ సూపరిండెంటింగ్ ఇంజనీర్ బి ఉమాశంకర్ మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాల్లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం గ్రామీణ ప్రాంతాల్లో సాధించిన ప్రగతిని కొనియాడుతూ వివరాలను తెలిపారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు వై వి రమణ,"ళాశాల డైరెక్టర్ డా.యం.శశిభూషణ రావు, సీతం కళాశాల అధ్యాపకులు, విద్యార్థులూ పాల్గొన్నారు. సమా జానికి ఉపయోగ పడే ఇటు వంటి కార్య క్రమాలు నిర్వహిస్తున్నందుకుగానూ అభినందిస్తూ బొత్స ఝాన్సీ లక్ష్మి గౌరవనీయులు బొత్స నారాయణ సందేశాలు పంపించారు.

పంచాయతి నిధులు దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్: పెదమరికి పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసిన పంచాయతీ సర్పంచ్, సెక్రటరీలపై చర్యలు తీసుకోవాలని సీపీఐ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సంగం డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పార్వతీపురం మన్యం జిల్లా, పెదమరికి పంచాయితీలోని చినమరికి గ్రామంలో పర్యటించి అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియా ముఖంగా మాట్లాడుతూ పార్వతీపురం మండలం, పెదమరికి పంచాయితీ సమస్యలకు నిలయంగా మారిందని అన్నారు. ఎక్కడ సరైన రోడ్ల సదుపాయం, కాలువులు లేవని అన్నారు. వర్షాలు పడితే మరింత దుర్భర పరిస్థితిని ప్రజలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.

దీనంతటికి కారణం సుమారు 45 లక్షల పంచాయతి నిధులు దుర్వినియోగమేనని, కావున నిధులు దుర్విని యోగానికి కారణమైన పంచాయతి ప్రెసిడెంట్, సెక్రటరీలపై చర్యలు చేపట్టి, నిధులు రికవరీ చేయాలని కోరారు. కార్యక్రమంలో భారతి, రాణి, గౌరమ్మ, కుమారి, గంగా తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: తెలుగు జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా 'తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం' పనిచేస్తుందని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు పేర్కొన్నారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళ వారం పార్వతీపురం లో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టులకు సరైన గుర్తింపు లేదని, నిత్యం సమాజహితం కోరే జర్నలిస్టులకు సంక్షేమం, భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ ఉన్నా తెలుగు జర్నలిస్టులు అందరినీ ఐక్యపరిచి, వారి సంక్షేమం కోసం కృషి చేస్తూ.. వారికి భరోసా కల్పించాలనే సదుద్దేశ్యంతో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఏర్పడిందని వివరించారు. సభ్యత్వం పొందిన జర్నలిస్టులకు రూ .10 లక్షలు ప్రమాద భీమా అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా వృత్తిలో ప్రతిభ కనబరిచిన తెలుగు జర్నలిస్టులకు ప్రతీ ఏడాది ఉగాది పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల నుండి చాలా మంది జర్నలిస్టులు వారి వివరాలు పంపిస్తున్నారని, ఈనెల 20తేదీ సాయంత్రం 5గంటలలోగా పంపించ వచ్చునన్నారు. ఉత్తమ జర్నలిస్టులను ఉగాది పండగ నాడు ప్రకటిస్తామని పేర్కొన్నారు. అనంతరం తెలుగు జర్నలిస్టు సంక్షేమ సంఘం లో సభ్యత్వనమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పొన్నెకంటి శ్రీనివాసాచారి, వర్కింగ్ జర్నలిస్టు మాలెంపాటి శ్రీనివాసరావు తదతరులు ఉన్నారు.

ప్రపంచ అటవీ దినోత్సవం

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా మంగళవారం అయ్యన్నపేట మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు అటవీ దినోత్సవం పై అవగాహన కార్యక్రమాన్ని జనసేన పార్టీ సీనియర్ నాయకులు, వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు(బాలు) నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిస్ట్రిక్ట్-102 గవర్నర్ కర్రోతు సత్యం మాట్లాడుతూ ప్రపంచంలో జీవకోటికి ఆశ్రయ మిచ్చేది అడవులని, అడవులే మనకు రక్షని, అడవులను కాపాడుకుంటే మానవాళికి జీవితాన్ని స్థాయిని, అందుకే ప్రతీ ఒక్కరూ మొక్కలునాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి కోయ్యాన లక్ష్మణ్ యాదవ్, సహా కార్యదర్శి కందివలస సురేష్, జాలీ వాకర్ పత్రి సాయి పాల్గొన్నారు.

నేర సమీక్ష చేసిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్: జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం జిల్లా ఎస్పీ ఎం.దీపిక మాసాంతర నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ దర్యాప్తులో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, చీటింగు కేసులను సమీక్షించి, ఆయా కేసుల్లో దర్యాప్తు పెండింగులో ఉండడానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయుటకు పలు సూచనలు చేసి, దిశా నిర్దేశనం చేశారు. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన జామి ఎస్ఐ జి.వీరబాబుకు "బెస్ట్ ఫెర్ఫార్మర్" అవా ర్డును అందజేశారు. ఈ సమావేశంలో ఎస్ఇబి అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, డీఎస్పీలు ఆర్.శ్రీనివాసరావు, బి.మోహనరావు, ఎల్.మోహనరావు, ఎం.వెంకటేశ్వర్లు, లీగల్ అడ్వయిజర్ వై.పరశురాం, డిపిఓ ఏఓ వెంకట రమణ, పలువురు ఎసైలు, పోలీసు కార్యాలయ పర్యవేక్షకులు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం: ఆశావర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక మన్యం జిల్లా వైద్యశాఖ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. శ్రామిక మహిళా సంఘం నాయకులు వి.ఇందిరా, సిఐటీయు జిల్లా అధ్యక్షులు డి.రమణ రావు, జిల్లా కోశాధికారి జి.వెంకటరమణలు మాట్లాడుతూ ప్రభుత్వం పనిభారాన్ని తగ్గించాలని, ప్రభుత్వ సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆశావర్కర్ల నియామకాలు ప్రభుత్వమే నిర్వహించాలని, అక్రమతొలగింపులు వేధింపులు ఆపాలని, రాజకీయ జోక్యం తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టరు జగన్నాధంకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.శివాని, లక్ష్మి, భాగ్యలక్ష్మి, శైలజ, జ్యోతి, నారాయణమ్మ లక్ష్మి తదితర ఆశాలు పాల్గొన్నారు.

వైసీపీ ఎమ్మెల్యేపై దాడికి ఖండన

విశాలాంధ్ర - చీపురుపల్లి: అసెంబ్లీ సమావేశంలో దళిత సామాజిక వర్గం చెందిన వైస్సార్సీపీ ఎమ్మెల్యే సుధాకర్ బాబుపై టీడీపీ ఎమ్మెల్యే దాడిని దళిత నాయకులు ఖండించారు. టీడీపీ నాయకులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాకుండా ఎక్కడపడితే అక్కడ టిడిపి నాయకులు దళిత నాయ కుల్ని అవమాన పరుస్తున్నారని అన్నారు. గతంలో మా ఓట్లతో గెలిచిన మీరు మమ్మల్ని అన్ని విధాలుగా కించపరిచే విధంగా మీరు మాట్లాడుతున్నందుకు చాలా బాధాకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళ గిరి సుధారాణి, శ్రీనివాసరావు, కోరుకొండ దాలయ్య, అద్దురి రామకృష్ణ, దీనుపల్లి రాము, బవిరి రవి, పోలయ్యే, యాగటి సింహాచలం, దన్నాన కన్నయ్య, రౌతు కనక రాజు, బోనేల నాగు తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో వైసీపీ నేతలు రౌడీల్లా ప్రవరిస్తున్నారు

విశాలాంధ్ర - వేపాడ: రాష్ట్రంలో అధికార వైసిపి అరాచకాలకు పాల్పడడం అసెంబ్లీ సాక్షిగా తెలుగుదేశం పార్టీకి చెందిన దళిత శాసనసభ్యుడు డోల బాల వీరాంజనేయ స్వామి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సీనియర్ శాసనసభ్యులు మాజీ మంత్రి గోరంట్ల బుచ్చయ్య చౌదరిలపై వైసీపీ శాసనసభ్యులు సుధాకర్ బాబు, వెల్లంపల్లి శ్రీనివాస్ ఇతర శాసనసభ్యులు అసెంబ్లీలో రౌడీలు, గూండాలు మాదిరిగా దాడి చేయడం హేయమైన చర్య అని శృంగవరపుకోట నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారిఅన్నారు. అసెంబ్లీ సాక్షిగా తెలుగుదేశం శాసనసభ్యులపై దాడి చేసిన వారిని వెంటనే శాసన సభ్యత్వాని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

నారా లోకేష్ యువగళం పాదయాత్రలో గొంప కృష్ణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట: నారా లోకేష్ 49వ రోజు మంగళవారం కదిరిలో నిర్వహిస్తున్న పాదయాత్రలో విశాఖ, అనకాపల్లి జిల్లాల టీడీపీ నాయకులతోపాటు యువనేత గొంప కృష్ణ హాజరయ్యారు. ఈ పాదయాత్ర సందర్భంగా మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణ, నాయకులు పల్లా శ్రీనివాసరావు, లాలం భాస్కర్‌రావు, పైలా ప్రసాదరావు, శృంగవరపుకోట నియోజవర్గం యువనేత గొంప కృష్ణ, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు

విశాలాంధ్ర - దత్తిరాజేరు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం సీట్లు ఉచిత ప్రవేశాల కొరకు రైట్ ఎడ్యుకేషన్ యాక్ట్ ప్రకారం 2023-24 విద్యా సంవత్సరానికి గాను తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి ఎం.వెంకట రావు మంగళవారం తెలిపారు. సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియ జేసారు. ఫీజ్ అంతా ప్రభుత్వమే చెల్లిస్తుందని అన్నారు.

అట్టహాసంగా అంతర్జాతీయ చిరుధాన్యాల మహోత్సవం

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని మండల మహిళా సమైక్య డి.ఆర్.డి.ఏ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం మండల స్థాయి అధికారుల సమక్షంలో అతర్జాతీయ చిరుధాన్యాల మహోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. అనంతరం చిరుధాన్యాలతో తయారుచేసిన వంటకాల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పట్నాయక్, మండల తహశీల్దార్ కృష్ణం రాజు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి, హౌసింగ్ ఏ.ఈ గంటా అప్పలనాయుడు, ఈఓపిఆర్డి సూర్యనారాయణ, పంచాయతీ రాజ్ జే.ఈ మహ మ్మద్ ఆలీ, ఉపాధి హామీ ఏపీఓ సన్యాసినాయ ఎడు, మెడి కల్ ఆఫీసర్ రాజు, పశు వైద్యాధికారి నాయుడు,ఏపిఎం శ్రీని వాస్, సీసీ కృష్ణ, కంప్యూటర్ ఆపరేటర్ శారదా, అకౌంటెంట్ పావని, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ శుభాలు కలగాలి: కోలగట్ల

విశాలాంధ్ర - విజయ నగరం టౌన్: శోభకృత్ నామ సంవత్సరంలో ప్రజలందరికీ శుభాలు కలగాలని రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి అభిలషించారు. ఉగాదిని పురస్కరించుకుని ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, పార్టీ నాయకులు కు, మహిళలకు, కార్యకర్తలకు ఉగాది శుభాకాంక్షలు మంగళవారం తెలియజేశారు.

సీఎం సహాయ నిధి పేదలకు గొప్ప వరం

విశాలాంధ్ర - బొబ్బిలి : సీఎం సహాయ నిధి ఆపదలో ఉన్న పేదలకు గొప్ప వరం లాంటిదని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు పేర్కొన్నారు. నియో జకవర్గ పరిధిలో గల బాడంగి, బొబ్బిలి, రామభద్రపురం మండలాలకు చెందిన ముగ్గురు వ్యక్తులకు గాను లక్ష 90 వేల రూపాయలు చెక్కులను ఆయన చేతుల మీదుగా సంబంధిత వ్యక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, ఎంపీటీసీ గొర్లి తిరుపతిరావు, వైసీపీ నాయకులు ఉన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థలులో 25 శాతం ఉచితంగా సీట్లు

విశాలాంధ్ర - భోగాపురం : ప్రభుత్వ నిబంధనల ప్రకారం మండలంలోని ప్రైవేట్ విద్యాసంస్థలులో 2023-24 విద్యా సంవత్సరమునకు సంబంధించి 25 శాతం సీట్లు 1వ తరగతిలో ఉచితంగా ప్రవేశానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. కావున మార్చి 22 నుంచి ఏప్రిల్ 4 మధ్యలో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, విద్యార్థుల వయస్సు 01 జూన్ 2023 నాటికి ఐదు సంవత్సరాలు నిండి ఉండాలని, అర్హులైన విద్యార్థులను జీవో నెంబర్ 24 ప్రభుత్వ నిబం ధనలు అనుసరించి లాటరీ ద్వారా ఎంపిక చేస్తామని ఎం ఈ ఒ రమణమూర్తి తెలిపారు. 1వ తరగతిలో చేర్పించే పిల్లలున్న తల్లిదండ్రులు వినియోగించుకోవాలన్నారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ జయప్రదం చేయండి

విశాలాంధ్ర - సీతానగరం: ఏప్రిల్ 5వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమంను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధ రావు పిలుపునిచ్చారు. మంగళవారం పెదబోగిలి గ్రామ పంచాయతీ చెత్త సంపద కేంద్రం వద్ద సమావేశం నిర్వహించారు. ముందుగా గోడ పత్రికలను విడుదల చేశారు. ప్రజా వ్యతిరేక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న చలో ఢిల్లీలో జరిగే కార్మిక కర్షక పోరాట ప్రదర్శనలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి జి వెంకట రమణ, మండలంలోని అన్ని గ్రామాల గ్రీన్‌అంబాసిడార్లు పాల్గొన్నారు.

ఉపాధిలో ఎన్.ఎం.ఎం.ఎస్ రద్దు చేయాలి

విశాలాంధ్ర - జామి: ఉపాధి పథకంలో నూతనంగా అమలు చేస్తున్న ఎన్.ఎం.ఎం.ఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఎస్ కోట నియోజకవర్గ నాయకుడు దేగల అప్పలరాజు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని పలు ఉపాధి హామీ చెరువులు వద్దకు వెళ్లి ఉపాధి కూలీలతో మాట్లాడారు. రెండు పూటలా పనివలన తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, గిట్టుబాటు కూలి రావడంలేదని వారి ఆవేదన వ్యక్తం చేశారు. అలమండ లో ఉపాధి క్షేత్ర సహాయకున్ని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఎన్.ఎం.ఎం.ఎస్ విధానం కారణంగా కూలీలకు తగిన కొలతల ప్రకారం కూలి రావడం లేదన్నారు.

యూటీఎఫ్ నిర్మాత ఎవిఎస్‌కు నివాళులు

విశాలాంధ్ర - బెలగాం: యుటిఎఫ్ సంఘ నిర్మాత అప్పారి వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా స్థానిక సుందరయ్య భవనంలో యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మురళీమోహన్ రావు మాట్లాడుతూ 1974 సంవత్సరంలో యుటిఎఫ్ ను స్థాపించి రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు ఎన్నో హక్కులు రాయితీ సాధించి పెట్టిన ఘనత ఎవిఎస్ దేనన్నారు. జిల్లా అధ్యక్షులు టి. రమేష్ మాట్లాడుతూ ఎవిఎస్ కృషి ఆశయాలను యుటిఎఫ్ కొనసాగిస్తుందని అందుకే ఈ రోజు రాష్ట్రంలో అతిపెద్ద సంఘంగా ఉందన్నారు. ఎవిఎస్ స్ఫూర్తిని అందుకుని ఈ సం.లో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎవిఎస్ ఫొటోకు పూలదండలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా ట్రెజరర్ కె. మురళీ, జిల్లా కార్యదర్శులు కె. భాస్కరరావు, ఎన్. శ్రీనివాసరావు, పి. వెంకటినాయడు మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి ఎక్స్ పోలో కురుపాంకి తృతీయ స్థానం

విశాలాంధ్ర - కురుపాం: ఇటీవల నిర్వహించిన పార్వతీపురం మన్యం జిల్లా స్థాయి ఈ ఎం డి పి ఎక్స్ పో 2023లో ఉత్తమ ప్రతిభ ను కనబరిచీ ప్యాబ్రిక్ ఫ్రమ్ ప్లాంట్స్ అనే అంశానికి తృతీయ స్థానం లభించింది. వీరికి పార్వతీపురం ఉపవిద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ బహుమతులు అందజేశారు. ఈ ప్రోజెక్టు కు గైడ్ టీచర్ గా సైన్సు ఉపాధ్యాయుడు రామ్ గాంధీ వ్యవహరించారు.మొదటి స్థానంలో కెజిబివి జోగంపేట (హెర్బల్ శానిటరీ ప్యాడ్స్) నవ్య శ్రీ, జ్యోత్స్న, ధనలక్ష్మి గైడ్ టీచర్: సరోజిని దేవీ, ద్వితీయ స్థానంలో జిల్లా పరిషత్ కత్తుల కవిటి: తక్కువ ఫీతో ఫైనాన్షియల్ ప్లానింగ్ ,పవన్, లావణ్య, దిల్లేశ్వరి గైడ్ టీచర్: వెంకట శ్రీకాంత్‌గా వ్యవహరించారు.

బాల్య వివాహాలు చేస్తే జైలుకే: కలెక్టర్ సూర్య కుమారి

విశాలాంధ్ర - విజయనగరం: బాలికలను అనాథలుగా, అనారోగ్యంగా మార్చే బాల్య వివాహాలను ఎక్కడా జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఎ. సూర్య కుమారి తెలిపారు. బాల్య వివాహాలు ఎక్కువగా డ్రాప్ అవుట్ అయిన అమ్మాయిలకే జరుగుతున్నాయని, దానివలన వారి భవిష్యత్తు అంధకారం కాదని గ్యారంటీ లేదని అన్నారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగితే అమ్మాయిలు అనాథలుగా మారిపోతారని, అనుకోని పరిస్థితుల్లో బాల్య వివాహం జరిగినా ఆ బాలికలను మరల చదువు కొనసాగించాలని, తద్వారా వారి కాళ్ళ పై వారు నిలబడే అవకాశాన్ని ఇచ్చినవారం అవుతామని అన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారిని జైలుకే పంపాలని అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మండల ప్రత్యేకాధికారులు, మెడికల్ అధికారులు, సి.డి.పి.ఓ లతో సఖి, సహేలి బృందాల పని తీరు, బాల్య వివాహాల నిరోధం, డ్రాప్ అవుట్ ల గుర్తింపు, టీనేజ్ ప్రేగ్నన్సి తదితర అంశాలపై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 71 టీనేజ్ ప్రేగ్నంట్స్ ఉన్నారని దీనిని బట్టి బాల్య వివాహాలు ఎక్కువగానే జరుగుతున్నాయని తెలుస్తోందని అన్నారు. టీనేజ్ వివాహాలను జరిపితే నేరస్తులవుతారని పురోహితులకు అర్థం అయ్యేలా వివరించాలన్నారు. టెన్త్, ఇంటర్ వారికీ కెరీర్ గైడెన్స్ పై అవగాహన కలిగించాలన్నారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా భూ గర్భ జల శాఖ వారు ముద్రించినజిల్లాలో భూ గర్భ జలవనరుల నిలువలు యాజమాన్య ఆవశ్యకత అనే పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రమణ కుమారి, ఐ.సి.డి.ఎస్. పి.డి శాంత కుమారి , జిల్లా పరిషత్ సి.ఈ.ఓ అశోక్ కుమార్, గ్రౌండ్ వాటర్ డి.డి. దుర్గా ప్రసాద్, మెప్మ పి.డి. సుధాకర్ రావు , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి మూడు రోజులపాటు నూకాలమ్మ జాతర

విశాలాంధ్ర- పాచిపెంట: మండల కేంద్రమైన పాచిపెంటలో వెలసిన శ్రీ శ్రీ నూకాలమ్మ తల్లి జాతర కార్యక్రమం ప్రతి ఏడాది ఉగాది ముందు రోజు నుంచి మూడు రోజులు పాటు ఘనంగా నిర్వహిస్తారు. ఈ జాతర కార్యక్రమం సందర్భంగా గ్రామస్తులు బంధువులకు కుటుంబీకులుకు సమాచారం అందించి జాతరకు ఆహ్వానిస్తారు ఈ జాతర కార్యక్రమానికి వచ్చిన భక్తులకు భోజనం ఏర్పాట్లతో పాటు మూడు రోజులు వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేసి భక్తుల నుంచి ప్రశంసలు పొందుతున్నారు. ఆలయ ప్రాంగణమంతా రంగురంగుల విద్యుత్ దీపాలను అలంకరించి నూతన శోభ సంతరించుకుంటుంది. మూడు రోజులు అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయడం నూకలమ్మ జాతర కమిటీ ముఖ్య ఉద్దేశం గత దశాబ్దంగా మూడు రోజులు జాతర కార్యక్రమాలు నిర్వహించే గ్రామస్తులు ప్రశంసలను అందుకుంటున్నారు. ఎంవి రమణ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. దూర ప్రాంతం నుండి వచ్చినటువంటి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని కమిటీ నిర్వాహకులు తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర - కురుపాం: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మహిళలంతా సద్వినియోగం చేసుకుని ఆర్థిక సామాజిక రంగాల్లో అభివృద్ధి చెందాలని ఎంపీపీ శెట్టి పద్మావతి అన్నారు. మంగళవారం వైఎస్ఆర్ ఆసరా మూడవ విడతపై అవగాహన సదస్సు గుమ్మడి గూడ, బియ్యాలవలస పంచాయతీలకు దండుసూరలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాలలో ముందు ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వము మహిళలకి అన్ని పథకాలు మంజూరులో మహిళలు కు అగ్ర స్థానం కల్పించిందని అన్నారు. డ్వాక్రా సంఘాల ఋణ మాఫీ ఈ పథకము మొదట విడత రెండవ విడత మహిళా సంఘాలు ఖాతా లో జమ జరిగిందని, మూడవ విడత 25 వ తేదీన ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ జి.సుజాత ,మన్యం జిల్లా గ్రీవెన్స్ విభాగం అధ్యక్షుడు శెట్టి. నాగేశ్వరరావు , గుమ్మడి గూడ సర్పంచ్ శెట్టి. సురేష్ ,కురుపాం సర్పంచ్ గార్ల సుజాత, ఏ పి యమ్ ఇ.వెంకట కిషోర్,సీసీ లు నాగేశ్వర రావు, తిరుపతి, లక్ష్మణ్, సంభందించి న వి. ఓ. ఏ.లు , రెండు పంచాయతి లు కి సంబంధించి న మహిళా సంఘాలు పాల్గొన్నారు.

వేడుకగా శ్రీరాభయాంజనేయ స్వామి తీర్థం

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని బానాది గ్రామంలో శ్రీరాభయాంజనేయస్వామి వారి 18వ వార్షికోత్సవ తీర్థమహోత్సవం మంగళవారం వేడుకగా జరిగింది. ఆలయ ధర్మకర్త తుమ్మపూడి రమేష్ విజయలక్ష్మి దంపతులు స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించగా వందలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారి ప్రసాదాలను స్వీకరించారు. గ్రామ సర్పంచ్ కర్రి యశోద గ్రామ పెద్దలు గళ్ళ రామచంద్రుడు, గళ్ళ రాము, గళ్ళ కోటారావు,గళ్ళ నరసింగరావు నక్క రాము, నక్క వెంకటరమణ, దుద్దు తాతారావు, గొర్లి శంకరరావు, దుద్దు నాయుడు, సింహాచలం నాయుడు,గళ్ళ అచ్చుతరావు తదితరుల సారథ్యంలో భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

మిరకిల్ కళాశాలలో 'టెక్ పెస్ట్'

విశాలాంధ్ర - భోగాపురం: మిరకిల్ ఇంజనీరింగ్ కళాశాలలో "వైవిద్" పేరిట టెక్ పెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ కంప్యూటర్ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ అర్జున్‌రావు మాట్లాడుతూ ఈ విధమైన కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలుగుతీస్తాయన్నారు. కళాశాల డీన్ డాక్టర్ శ్రీనివాసరావు బెహరా మాట్లాడుతూ మొదటి రోజు 'ఫ్లాష్ మాబ్' తో విద్యార్థులు ఉర్రుతలూగించారని, రెండో రోజు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల తమ ఉత్సాహాన్ని ప్రదర్శించారని విద్యార్థులను అభినందించారు. అనంతరం కోకో, కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ ఆటలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కళాశాల హెచ్ఆర్ అడ్మిన్ డాక్టర్ చల్ల త్రినాధరావు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉగాది ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడాలి

విశాలాంధ్ర - గుర్ల: శోభకృత్ నామ సంవత్సరాది సందర్భంగా గుర్ల మండల ప్రజానీకానికి, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు పొట్నూరు ప్రమీలసన్యాసినాయుడు శుభాకాంక్షలు తెలిపారు. షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఉగాది... కొత్త లక్ష్యాలకు, కొత్త ఆలోచనలకు, ఉజ్జల భవిష్యత్తుకు, గుర్ల మండల సమగ్రఅభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు.

పేకాట రాయుళ్లు అరెస్టు

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని బొద్దాం గ్రామంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై దాడి చేసి ఆరుగురు వ్యక్తులను పట్టుకున్నట్లు వల్లంపూడి ఎస్సై కే.రాజేష్ తెలిపారు. కొత్త అమావాస్య పండగను పురస్కరించుకొని, గ్రామ సమీపంలో పేకాట నిర్వహిస్తున్నట్టు వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో మాటవేసి చాకచక్యంగా దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో ఆరుగురు పేకాటరాయుళ్లను పట్టుకోవడంతోపాటు వారి వద్ద నుండి రూ.17 వేల 800 నగదును స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై రాజేష్ చెప్పారు.

రహదారులను ఎమ్మెల్యే పరిశీలన

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో పలు రహదారులను ఆధునికరించేందుకు నడుం బిగించిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు మంగళవారం జిల్లా ఆర్ అండ్ బి శాఖ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన రహదారి, మైదానం వీధి రహదారి, ప్రభుత్వ జూనియర్ కళాశాల రహదారితో పాటు చర్చివీది మీదుగా జనశక్తి కాలనీ వరకు గల అంతర్గత సిసి రహధారిని ఆధునీకరించేందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరెంటెండెంట్ డా. బి.వాగ్దేవి, ఆర్ అండ్ బి ఈఈ ఎం.జేమ్స్, డిఈ ఎ.అప్పాజీ, ఎఈలు రాజేంద్రకుమార్, బి ప్రమీల, పిఆర్ డిఈ రత్నాకర్, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు, వైసిపి సీనియర్ నాయకులు బోను ఆదినారాయణ, పోల ఈశ్వరనారాయణ, ఎస్. శ్రీనివాసరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆధార్ కార్డులను అప్‌డేట్ చేసుకోండి

విశాలాంధ్ర - శృంగవరపుకోట: ఆధార్ కార్డులను ప్రతి ఒక్కరూ అప్ డేట్ చేసుకోవాలని సీఎస్డీటీ ఎస్వీఎస్ మూర్తి స్పష్టం చేశారు. ఎస్.కోట పట్టణములోని గ్రామ సచివాలయంలో నిర్వహిస్తున్న ఆధార్ ప్రత్యేక కేంద్రాన్ని సీఎస్డీటీ మూర్తి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఎస్డీటీ మాట్లాడుతూ ఈనెల 27, 28, 29 తేదీల్లో నిర్వహించనున్న ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆధార్ అప్ డేట్ కి వెళ్లే వారు ఫోటోతో పాటు బ్యాంకు, పాన్, ఓటు తదితర అడ్రస్ ప్రూఫ్ కార్డులను తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాలని సీఎస్డీటీ మూర్తి సూచించారు.

2024లో వైసీపీ విజయం ఖాయం: మజ్జి

విశాలాంధ్ర - రామభద్రపురం: 2024లో జరగనున్న రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో విజయనగరం జిల్లాలో ఉన్న తొమ్మిది అసెంబ్లీ స్థానాలను వైఎస్ఆర్సిపి కైవసం చేసుకుంటుందని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో ఆయన మాట్లాడారు. వైయస్ఆర్ ప్రభుత్వం పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని ఆ పథకాలే రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో మరల మరోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంభంగి వెంకట చినఅప్పలనాయుడు, జడ్పిటిసి అప్పి కొండ సరస్వతి, ఎంపీపీ లక్ష్మణరావు, పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

అమ్మవార్ల ఆశీస్సులు ప్రతిఒక్కరిపై ఉండాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: జగజ్జనని, జగదేకరూపిణి నూకాలమ్మ ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైన ఉండాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అభిప్రాయం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక కర్రల మార్కెట్లో వేంచేసియున్న నూకాలమ్మ ఆలయాన్ని దర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు వైసీపీ నాయకులు యడ్ల రాజేష్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.నూకాలమ్మ 65వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఆలయ కమిటీ ప్రత్యేక పూజలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం విశేషం అన్నారు.కొత్త అమావాస్య పర్వదినం రోజున అమ్మవారికి విశేషాలు అలంకరణలు పూజాదికాలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యాన్ని ఆలయ కమిటీ కల్పించడం అభినందనీయమన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర - వంగర: వంగర మండలం లక్ష్మింపేట గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన 210 బస్తాల పిడిఎస్ బియ్యంను శ్రీకాకుళం జిల్లా విజిలెన్స్ ఎన్‌పోర్సు మెంట్ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. మంగళవారం విజిలెన్స్ ఎస్.పి ఏ.సురేష్ బాబుకు అందిన సమాచారం మేరకు విజిలెన్స్ ఎన్ ఫార్సుమెంట్ సి.ఐ అప్పల నాయుడు, హెచ్ సి రామ్మోహన్‌రావులతో కూడిన బృందం లక్ష్మింపేటలో చిన్నంనాయుడు ఇంట్లో అక్రమ నిల్వలపై దాడులు చేసి బియ్యం పట్టుకున్నారు. నాలుగు లక్షల రూపాయల విలువ చేసే ఈ 210 బస్తాలు బియ్యం ను చిన్నంనాయుడు, ఇంట్లో నిల్వ చేసినట్లు సమాచారం మేరకు దాడి చేశామన్నారు. వంగర సి ఎస్ డి టి బలివాడ గోవిందరావు , విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ అప్పలనాయుడు, హెచ్ సి రామ్మోహన్, పిసిలు శేషగిరి, లక్ష్మీనారాయణ, వీఆర్వోలు కృష్ణ, సచివాలయం వీఆర్వో బలరాంలు వీరి వెంట తీసుకెళ్లారు.

చింతాడ జామి సచివాలయాలను డీపీఓ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర- జామి: మండలంలోని చింతాడ, జామి సచివాలయాలను జిల్లా పంచాయతీ అధికారి నిర్మలాదేవి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చింతాడలో చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. స్వామిత్వ సర్వే వివరాలను తెలుసుకున్నారు. ఇటీవల జిల్లాలోని నందిగామ గ్రామాన్ని ఎంతో ఆదర్శంగా తీర్చిదిద్దడం జరిగిందని, ఉత్తమ పంచాయతీగా ఉన్న నందిగామను ఆదర్శంగా తీసుకొని మిగతా కార్యక్రమాలు చేయాలని సూచించారు. అనంతరం ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రం వద్ద స్థానిక సర్పంచ్ అప్పల సుబ్రహ్మణ్యం స్థానిక పంచాయతీ కార్యదర్శి శివ కుమారితో కలిసి మొక్కలను నాటారు. అక్కడి నుంచి జామి సచివాలయం పనితీరును స్వయంగా తనిఖీ చేసి తెలుసుకున్నారు. సచివాలయంలో పనిచేస్తున్న ఆధార్ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు.

పెట్రోల్ బంకు దాడి కేసులో ఇద్దరు అరెస్ట్

విశాలాంధ్ర -విజయనగరం క్రైమ్ : పట్టణంలో ఓ పెట్రోల్ బంక్ లో సిబ్బందిపై దాడి చేసిన కేసులో జొన్నగుడ్డి కి చెందిన వంకర శ్రీనివాస్, నటరాజ కాలనీకి చెందిన చందక బుజ్జిలను మంగళవారం అరెస్టు చేసినట్లు ఒకటవ పట్టణ సీఐ బి .వెంకటరావు తెలిపారు. ఈ ఇద్దరు నిందితులు ఈ నెల 18న పట్టణంలోని ఒక పెట్రోల్ బంకు వద్ద బండిలో పెట్రోల్ పోయించుకొని, బంకు సిబ్బందితో గొడవపడి, డబ్బులు ఇవ్వకుండా వెళ్ళిపోయి, మరలా కొంతమంది కుర్రాళ్లతో వచ్చి, దౌర్జన్యం కు పాల్పడినట్లు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 1వ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.ఈ కేసులో ప్రధాన ఇద్దరు నిందితులను తరలించినట్లు చెప్పారు. ఈ కేసు దర్యాప్తులో ఎస్సై భాస్కర్రావు సహకరించినట్లు సిఐ చెప్పారు.

పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావ పంపిణీ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : విద్యార్థుల్లో ఐరన్, కాల్షియం లోపాలను తగ్గించేందుకే మధ్యాహ్న భోజన పథకంలో 'రాగి జావ'ను అదనపు పౌష్టికాహారంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు స్పష్టం చేశారు. ఎస్.కోట మండలం బొడ్డవరలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన లిజగనన్న గోరుముద్ద పథకంలో భాగముగా రాగి మాల్ట్ (జావ) మండలస్థాయి పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాగిజావను శ్రీసత్యసాయి ఛారిటబుల్ ట్రస్టు సహకారంతో విద్యార్థులకు అందించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, స్థానిక సర్పంచ్ డి.మీనా, ఎస్.కోట మేజర్ పంచాయితీ సర్పంచ్ జి.సంతోషికుమారి, స్థానిక వైస్ సర్పంచ్ అడారి అప్పారావు, మాజీ సర్పంచ్ బుజ్జి, నాయకులు మురళీరాజు, కేతా వీరన్న, సన్యాసిదేముడు, చిన అప్పారావు, సత్యనారాయణ, శ్రీరాములు, రామకృష్ణ, మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ, ఎమ్పీడిఓ శేషుబాబు, పంచాయితీ విస్తరణాధికారి శ్రీనివాసరావు, ఎస్.కోట పంచాయితీ కార్యనిర్వహణాధికారి పాత్రో పాల్గొన్నారు.

భోగాపురం: ముక్కాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా "రాగి జావ" పంపిణీని రాష్ట్ర మత్స్య శాఖ డైరెక్టర్ మైలపిల్లి నరసింహులు ప్రారంభించారు. విద్యార్థుల ఆరోగ్యమే ప్రధాన ధ్యేయంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు. హెచ్ఎం శ్రీదేవి మాట్లాడుతూ రాగిజావ పాఠశాలలో మంగళవారం, గురువారం, శనివారం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముక్కాం మత్స్యకార సొసైటీ డైరెక్టర్ మసేను, ఎస్ఎంసీ చైర్మన్ బడి నరసమ్మ, హెచ్ఎం గుడివాడ శ్రీదేవి, ఉపాధ్యాయులు పడాల చంద్రశేఖర్, కె.లక్ష్మణరావు, ఎస్.భవాని, ఎల్.పార్వతి దేవి, ఈ.అనసూయ, ఆర్.శ్రీనివాసరావు, పి.సూర్యకాంతం, ఎం.గణపతి, బాలి పిల్లి రఘు, సిఆర్పి మాత శేషుబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

కురుపాం: రాగి జావ బలవర్ధకమైన ఆహారం అని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ శెట్టి పద్మావతి అన్నారు. మంగళవారం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కురుపాంలో జగనన్న గోరుముద్ద లో భాగంగా రాగి మాల్ట్ పంపిణీ లాంచనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి. శంకరరావు , జడ్పీటీసీ సుజాత ,సర్పంచ్ సుజాత , వైస్ సర్పంచ్ ఆదిల్ , ఎంపీటీసీలు స్వామి యాజులు, మండల, జిల్లా కోఆప్షన్ సభ్యులు,పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్: జగనన్న గోరుముద్దలో భాగంగా వారానికి 3 రోజులు రాగి జావ పంపిణీ కార్యక్రమం శాంతినగర్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలు ఆచంట మణి ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభమైంది. విద్యార్థులు అందరూ ఉత్సాహం రాగిజావ అశ్వదించడము జరిగింది. ప్రధాన ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ విద్యార్థులకు బలం తో పాటు పోషకాలు ఎక్కువగా వుండే ఇటువంటి బలవర్ధక మయిన అహరం ప్రభుత్వం అందిచడం చాలా ఆనందంకర విషయమన్నారు. కార్యక్రమంలో స్కూల్ ఇంచార్జి మబ్బులు పాల్గొనడం జరిగింది.

వంగర: జగనన్న గోరుముద్దలో భాగంగా వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమంను ప్రారంభించారు. మండల విధాశాఖాదికారి వై.దుర్గారావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం రాగి జావవల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎం. రమణమ్మ , కె.పారి నాయుడు, ఎస్ఎంసి చైర్మన్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

గజపతినగరం: మండలంలోని మరుపల్లి గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాల జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన పథకం పోషకాలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం జడ్పిటిసి గార తవుడు, గ్రామ సర్పంచ్ లంక రామలక్ష్మి, ఎంఈఓ విమలమ్మ, వైసీపీ నాయకులు బెల్లాన త్రినాధరావు గ్రామ నాయకులు లంక సత్యనారాయణ తదితరులు రాగి జావను పంపిణీ చేశారు. శ్రీరంగ రాజపురం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్ద ప్రోగ్రాంలో ఎంపీడీవో పప్పు సుదర్శనం గ్రామ సర్పంచ్ గేదెల ఈశ్వరరావు, మండల అధికారులు పాల్గొన్నారు.కింగువ గ్రామంలో స్కూల్ పిల్లలకు అల్పాహారం కింద రాగిజావని వైఎస్ఆర్సిపి యువ నాయకులు లంక గణేష్ సర్పంచ్ సురప్పడు ఎంపీటీసీ శ్రీను అందజేశారు.

తెర్లాం: మండలంలో మంగళవారం తెర్లాం స్థానిక జెడ్పీ హెచ్ స్కూల్ యందు "రాగి జావ పంపిణీ"ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం అయింది. ఈ కార్యక్రమంలో తెర్లాం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎన్. ఉమాలక్ష్మి , జెడ్పీటీసీ ప్రతినిధి జి.రామారావు, తెర్లాం గ్రామ సర్పంచ్ బి.రూపవతి , ఎంపీటీసీ సభ్యులు జి.ఆనంద రావు, ఎం అర్ ఓ డి.రాజేశ్వర రావు, ఇంఛార్జి ఎంపిడిఓ డి.వి.అప్పారావు , హైస్కూల్ హెచ్ ఎం అర్. పాపా రావు హాజరై వారి చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి ఆర్పీ బి ఉమా, వెల్ఫేర్ అసిస్టెంట్ ఎస్.హరి నాయుడు, స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎంపిపి ఎన్. ఉమాలక్ష్మి , జెడ్పీటీసీ ప్రతినిధి రామారావు రాగి జావ కార్యక్రమం యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు అని ఎం ఈ ఓ జే తిర్నాధరావు మంగళవారం తెలిపారు.

మెంటాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకం జగనన్న గోరుముద్ద లో భాగంగా విద్యార్థులకు బలవర్ధమైన మెరుగైన రుచికరమైన నాణ్యమైన పౌష్టికాహారంతో ఐరన్ కాల్షియం వంటి పోషకాలు అందించి విద్యార్థులలో రక్తహీనత బలహీనత పోషక లోపాన్ని నివారించేందుకు ఇకమీదట ప్రతి పాఠశాలలోనూ వారానికి మూడు రోజులు బెల్లంతో కూడిన రాగి జావా విద్యార్థులకు అందిస్తున్నట్లు వైసిపి మండల అధ్యక్షులు ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు అన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో రాగిజావ అందించే ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సారికి ఈశ్వరరావు, జడ్పిటిసి ప్రతినిధి లెంక రత్నాకర్ నాయుడు, మెంటాడ గ్రామ పంచాయితీ సర్పంచ్ రేగిడి రాంబాబు, ఎంపీడీవో త్రివిక్రమ రావు, మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది నాని, సి ఆర్ పి చెలుమూరి కృష్ణవేణి, హెచ్ఎం అరుణ, హై స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డెంకాడ: మండలంలోని పినతాడివాడ మండలం పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న గోరుముద్ద మధ్యాహ్నం భోజన కార్యక్రమంలో నూతనంగా అమలు చేస్తున్న రాగి మాల్ట్ డ్రింక్ ను లాంఛనంగా ప్రారంభించారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్ము నాయుడు, పిఎసిఎస్ చైర్మన్ రొంగలి కనక సింహాచలం, గ్రామ సర్పంచ్ లెంక లక్ష్మణరావు, ఎంపీటీసీ అచ్చుమనాయుడు పాల్గొన్నారు.

చీపురుపల్లి: పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలుర) లో విద్యార్థిని, విద్యార్థులకు రాగిజావను అందించే కార్యక్రమాన్ని చీపురుపల్లి ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ, అనంతం, జడ్పీటీసీ సభ్యులు వలిరెడ్డి శిరీష, శ్రీనివాసనాయుడు, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, శ్రీనివాసరావు, యువ నాయకులు బెల్లాన వంశీకృష్ణ జిల్లా డిప్యూటీ డిఈఓ వాసుదేవరావు, ఎంఈఓ భానుప్రకాష్ చేతులు మీదగా లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పి. కుమారస్వామి, ఐకేపీ ఏపీఎం రాజశేఖర్, ఎంపీటీసీలు, వార్డు మెంబెర్స్, ప్రజాప్రతినిధులు, టీచర్స్ గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాడంగి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాడంగిలో హెచ్ఎం త్రినాథరావు ఆధ్వర్యంలో జడ్పీటీసీ రామారావు, ఎంపీటీసీ శ్రీనివాసరావు, ఎంఈఓ కృష్ణమూర్తి రాగిజావ పంపిణీని ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కొండలరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

వేపాడ: ఆరోగ్యంతోనే వికాసవంతమైన విద్యకు సాకారమవుతుందన్న లక్ష్యంతోనే సీఎం జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు రాగి జావ సరఫరాకు శ్రీకారం చుట్టారని డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చిన రాము నాయుడు అన్నారు. మండల కేంద్రంలోని వేపాడ ఆదర్శపాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రాగి జావ పంపిణిలో డీసీసీబీ చైర్మన్ చిన రాము నాయుడు, జడ్పీటీసి అప్పారావు, ఎంపీపీ సత్యవంతుడు తదితరులు వేర్వేరుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రావాడఈశ్వరరావు, హై స్కూల్ఇంచార్జి హెచ్ ఎం కన్నయ్య, సోంపురం ఎంపీటీసీ ఆకుల సత్తిబాబు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ మూకల కస్తూరి, పలువురు ఉపాధ్యాయులు,డాక్టర్ కే రాజు,ఆరోగ్య శాఖ సిబ్బంది, ఎన్ కె ఆర్ పురం ఉప సర్పంచ్ కండిపల్లి పెద నాయుడు, బూసరి సింహాచలం నాయుడు, స్కూలు కమిటీ చైర్మన్ అప్పలనాయుడు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి : రాగి జావ విద్యార్థులకు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని విద్యార్థులు సద్విని చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెంకట మురళీకృష్ణ రావు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణం గొల్లపల్లి లో శ్రీ వేణుగోపాల మున్సిపల్ హైస్కూల్లో రాగి జావా పౌష్టికాహారం ఆహారం విద్యార్థులకు అందించే కార్యక్రమాన్ని స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 12 వ వార్డ్ కౌన్సిలర్ సావు శారద గారు స్కూల్ కమిటీ చైర్మన్ పైల కృష్ణవేణి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, స్కూల్ స్టాఫ్ వైసిపి నాయకులు తుట్ట తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం: విద్యార్థుల్లో ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు ప్రభుత్వం మంగళవారం ప్రారంభం చేసిన రాగి మాల్టు పథకాన్ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల ప్రజా ప్రతినిదులు, నాయకులు, అధికారులు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బాబ్జి, ఎంపిపి ప్రతినిధి శ్రీరాములు, ఎంపిడిఓ ప్రసాద్, మండల విద్యాధికారి జి. సూరిదేముడు,ఎంపీటీసీలు గౌరీకిరణ్, కుసుమ సూర్యనారాయణ, ఆర్పీ, హెచ్ ఎం ఇళ్ళా ప్రసన్నలక్ష్మి, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు వోలేటి తవిటి నాయుడు పాల్గొన్నారు.

మండలంలోని నిడగల్లు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళ వారం రాగి మాల్టు పథకాన్ని ప్రారంభించారు. దీన్ని విధ్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆరుద్ర మ్మ, ఎంపిటిసి సూర్యనారాయణ, గ్రామ పెద్ద గాజాపు శ్రీనివాసరావు, ఎస్ ఎం సి ఛైర్మన్ వెన్నెల తిరుపతిరావు, ఉప సర్పంచ్ బర్ల సింహాచలం, హెచ్ ఎం మరడాన శివున్నాయుడు,టీచర్లు, విధ్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాప్రజలకు శోభ కృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలను కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. శుభ కృత్ నామ సంవత్సరంలో జిల్లా ప్రగతి దిశగా నడవాలని ఆకాక్షించారు. జిల్లా ప్రజలు శోభ కృత్ నామ సంవత్సరంలో సుఖశాంతులతో ఉండాలని, ప్రతి ఇంటా ఆర్థిక స్వావలంబన కలగాలని ఆయన కోరారు.